WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

17-12-2024



## ప్రశాంతంగా గ్రూప్ -2 పరీక్షలు

- రెండు రోజులపాటు సజావుగా పరీక్షల నిర్వహణ
- గ్రూప్ 2 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం,మహా: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 15, 16 నాడు 2 రోజుల పాటు నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరిగి నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

06



## గ్రామాల్లో దుమ్ము ధూళితో ప్రజల అవస్థలు

- మున్సిపాలిటీని గ్రామపంచాయతీలుగా మార్చాలి
- సిపిఐ నేత అయోధ్య డిమాండ్

మణుగూరు, డిసెంబర్ 16, మహా : మణుగూరు మున్సిపాలిటీని గ్రామపంచాయతీలుగా మార్చాలని ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం అమలు జరపాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుల్లోజు అయోధ్య డిమాండ్ చేసారు. మణుగూరు మున్సిపాలిటీ గ్రామాల్లో, సింగరేణి ఎఫెక్టెడ్ ఏరియాలలో జిల్లా కలెక్టర్ పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.




04



03

# పాలేరు టూ పట్నం

## "పాలేరు"లో పేదల బియ్యం పక్కదారి

- పాలేరు నియోజకవర్గం నుంచి విశాఖపట్నం పోర్టు కు అక్రమ రవాణా..
- క్వింటాల కొద్ది బియ్యంను బొక్కుతున్న వ్యాపారులు..
- గ్రామాల్లో లబ్ధిదారుల నుంచి బియ్యం సేకరణ..
- కేజీ రూ.10 నుంచి 15చొప్పున కొనుగోలు
- కొందర డీలర్ల ప్రమేయం పై అనుమానాలు
- అనేక సార్లు పట్టుకుంటున్న వ్యాపారాన్ని వదలని అక్రమదారులు
- కఠినచర్యలు లేకపోవడమే కారణం అని అంటున్న ప్రజలు
- మంత్రి పొంగులేటి దృష్టి సారిస్తే అడ్డుకట్ట వేయడం ఖాయమని అంటున్న ప్రజలు

పాలేరు, మహా

నిరుపేదలకు అందించాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి.. పేదల ఆకలి తీర్చే అన్నపూర్ణగా భావించే రేషన్ బియ్యాన్ని కొందరు వ్యాపారులు అక్రమ దందాకు ఒడిగడుతూ లక్షలు దండుకుంటున్నారు.. చట్టాలలో లోపాలు.. అధికారుల నిర్లక్ష్యం.. పోలీసుల పట్టువీడుపు.. ఫలితంగా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం అక్రమ దందా.. మూడు పూలు ఆరు కాయలుగా వర్థిల్లుతుంది.. ఇది ఎక్కడో జరుగుతుందో అని అనుకుంటే పోరపాటే.. మూడు జిల్లాలకు కేంద్రంగా ఉన్న పాలేరు నియోజకవర్గం నుంచి అక్రమ రేషన్ దందా విచ్చలవిడిగా సాగుతుందనడానికి ఇటీవలే జరిగిన పరిణామాలే నిదర్శనం. ఇటీవలే అక్రమంగా నిల్వ ఉంచి రవాణా చేస్తున్న 180 క్వింటాల రేషన్ బియ్యాన్ని పక్క సమాచారంతో పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన ప్రభుత్వ అధికారులకు కళ్ళు తెరిపించే విధంగా ఉంది. ఈ ఒక్కటే కాదు.. ఇప్పుడే కాదు.. గత పదేళ్ళ నుంచి అక్రమ దందా కొనసాగుతూనే ఉంది. పాలేరు నియోజకవర్గం నుంచి వేలాది క్వింటాల బియ్యం ఆంధ్ర రాష్ట్రానికి రవాణా అవుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.



## కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆందోళన...!

నేలకొండపల్లి, మహా: కొనుగోలు కేంద్రంలో తేమ శాతం లో వివక్ష చూపుతున్నారని స్థానిక రైతులు ఆందోళన చేపట్టారు. మండలం లోని రాజారాంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో మంగాపురతండా లో కొనుగోలు కేంద్రం ను ఏర్పాటు చేశారు. కాగా కేంద్రంలో నిర్వహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని సోమవారం కేంద్రం వద్ద ఆందోళన కు దిగారు. కేంద్రం నిర్వహకులకు అనుకూలంగా ఉన్న వారికి తేమ శాతం లేకున్నా కాంటాలు వేస్తున్నారని... కాంటాలు కూడ సీరియల్ గా వేయటం లేదని మండిపడ్డారు.



02

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

## కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, డిసెంబర్ 16:మహా:** ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఖమ్మం మదీన మసీదు అధ్యక్షుడు ఎం.డి. హకీం ముస్తఫా నగర్ ఏరియాలోని మైనారిటీలకు ఖబరస్తాన్ ఏర్పాటుకు భూమి కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన చింతలపాటి చెన్నారావ్ మన ఊరు మన బడి పథకం క్రింద తల్లాడ మండలం కుర్నవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 45 లక్షల విలువ గల పనులు చేశానని, అందులో 10 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, త్వరగా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యా శాఖ అధికారికు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామానికి చెందిన కృష్ణవేణి వల్లభి గ్రామం నందు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పోస్ట్ ఖాళీ అయినందున ఎస్టి కులస్తురాలైన తనకు అవకాశం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తల్లాడ గ్రామానికి చెందిన ఈలప్రోలు అంజలి ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆది నుంచి మహిళలను బలహీనురాలుగా చిత్రీకరించారు

## వైరా స్టడీ సర్కిల్ కన్వీనర్ బొంతు సమత



**వైరా, డిసెంబరు 16, మహా:** ఆది నుంచి మహిళలను బలహీనురాలు గా చిత్రీకరించారు అని పురాణాలు, ఇతిహాసాలు, సనాతన ధర్మం అన్నింటి లో శక్తి లేని వ్యక్తి గా ఇతరుల పై ఆధారపడి జీవించే వారిగా మహిళలను ఒప్పించే ప్రయత్నం జరిగింది అని వైరా మాజీ ఎంపీపీ, స్టడీ సర్కిల్ కన్వీనర్ బొంతు సమత అన్నారు. సోమవారం వైరా సిపిఎం కార్యాలయం లో జరిగిన స్టడీ సర్కిల్ లో మహిళలు –హింస పై సమత మాట్లాడుతూ శివ పార్వతుల కథలో కూడా పార్వతికి రక్షణ గా పురుషుడు బొమ్మ తయారు చేసి పెట్టారు అని అక్కడ నుండి మహిళలు రక్షణకు పురుషులు పై ఆధారపడి జీవించే విధంగా వ్యవస్థీకృతం అయి వేల సంవత్సరాల గా వర్ధిల్లుతుంది అని సమత అన్నారు. యుద్ధం, మత ఘర్షణలకు మొదటి బాధితులు మహిళలు అన్నారు, మహిళ అభ్యున్నతికి అనేక సంఘసంస్కరణ ఉద్యమాలు తోపాటు జాతీయోద్యమం,, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో సాధారణ మహిళలు సైతం ఉద్యమం లో భాగస్వామ్యం కావడం మహిళ చైతన్యం పెరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ సభ్యులు బొంతు రాంబాబు, పారుపల్లి చంద్రశేఖర్ బాబు పారుపల్లి కృష్ణారావు, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరావు, చింత నిప్పు చలపతిరావు, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# జీళ్ళచెరువులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే



**పాలేరు, డిసెంబర్ 16,మహా:** కూసుమంచి మండలం జీళ్ళ చెరువు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను నమోదు చేసే ఇంటింటా సర్వే కార్యక్రమం వేగంగా సాగు తున్నది. గత వారం రోజులుగా సర్వే కొనసాగుతుండగా సోమవారం జీళ్ళచెరువు ఎస్సీ కాలనీలో జీళ్ళచెరువు పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఇరిగేషన్ ఏఈ కోటేశ్వరరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సమక్షంలో సర్వే కార్యక్రమంను ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులు ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఇందిరమ్మ యాప్ ఏర్పాటు చేయగా, ఆ యాప్ లో కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసేందుకు గాను ఇంటింట సర్వే కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, గోపగాని వీరబాబు, మొక్క రాము, గోపి లక్ష్మయ్య, కత్తి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన...!

## కాంటాలో వివక్ష చూపుతున్నారని రైతులు నిరసన

**నేలకొండపల్లి, డిసెంబర్ 16 మహా:** కొనుగోలు కేంద్రంలో తేమ శాతం లో వివక్ష చూపుతున్నారని స్థానిక రైతులు ఆందోళన చేపట్టారు. మండలం లోని రాజారాంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో మంగాపురతండా లో కొనుగోలు కేంద్రం ను ఏర్పాటు చేశారు. కాగా కేంద్రంలో నిర్వహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని సోమవారం కేంద్రం వద్ద ఆందోళన కు దిగారు. కేంద్రం నిర్వహకులకు అనుకూలంగా ఉన్న వారికి తేమ శాతం లేకున్నా కాంటాలు వేస్తున్నారని... కాంటాలు కూడ సీరియల్ గా వేయటం లేదని మండిపడ్డారు. రాత్రి సమయంలో కూడ కాంటాలు వేస్తున్నారని పలువురు ఆరోపించారు. గన్నీ సంచుల వలన కాంటాలు జాప్యం అవుతుందని నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న సొసైటీ చైర్మన్బాలాజీ కేంద్రం వద్ద కు వెళ్లి విచారించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అదే విధంగా సొసైటీ కార్యదర్శి రామకోటయ్య ను వివరణ కోరగా... కేంద్రం వద్ద ఎలాంటి వివక్ష లేదన్నారు. గన్నీ సంచులు ఆలస్యం గా రావటం వలన కాంటాలు ఆలస్యమైందని అన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు.





## బాల సదనాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

**ఖమ్మం, డిసెంబర్ 16:మహా:** బాల సదనాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, దీనికి సంబంధించిన పనులను పకడ్బందీగా అధికారులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని బాల సదనం భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాల సదనంలో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులు, పిల్లలకు ఆహ్లాదం కోసం కల్పించాల్సిన ఆట పరికరాల పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ బాల సదనంలోని స్థలంలో ఉన్న బండలను తొలగించి భూమి చదును చేయాలని అధికారులకు తెలిపారు. అక్కడ పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా ఉయ్యాల, జారుడు బండ, షటిల్ కోర్ట్ వంటి వివిధ ఆటలకు ఏర్పాటు చేస్తూ మంచి ప్లే ఏరియా సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, బాల సదనం సూపరింటెండెంట్ వరలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఎర్రగడ్డతండాలో సీసీ రోడ్లకు శంకుస్థాపన



**పాలేరు, డిసెంబర్ 16,మహా:** కూసుమంచి మండలంలోని ఎర్రగడ్డ తండా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషి తో మంజూరైన ఎన్ఆర్ఈజీఎస్ అంతర్గత సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. సోమవారం కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, బానోతు రామ్ కుమార్, జర్పుల శ్రీనివాస్ నాయక్, మాదాసు ఉపేందర్, కార్యకర్తలు, నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

Follow: @ANNTELUGU
17-12-2024
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పాలేరు టూ పట్నం

## పాలేరు నియోజకవర్గం నుంచి విశాఖపట్నం పోర్టుకు అక్రమ రవాణా

- "పాలేరు"లో పేదల బియ్యం పక్కదారి
- క్వింటాల కొద్ది బియ్యంను బొక్కుతున్న వ్యాపారులు..
- గ్రామాల్లో లబ్ధిదారుల నుంచి బియ్యం సేకరణ..
- కేజీ రూ.10 నుంచి 15చొప్పున కొనుగోలు
- కొందర డీలర్ల ప్రమేయం పై అనుమానాలు
- అనేక సార్లు పట్టుకుంటున్న వ్యాపారాన్ని వదలని అక్రమదారులు
- కఠినచర్యలు లేకపోవడమే కారణం అని అంటున్న ప్రజలు
- మంత్రి పొంగులేటి దృష్టి సారిస్తే అడ్డుకట్ట వేయడం ఖాయమని అంటున్న ప్రజలు



### ఆంధ్రాలో అక్రమాల అలజడి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్రమ రేషన్ బియ్యం దందా హాల్ చల్ చేస్తుంది.. ఇటీవలే పోర్టు కు వెళ్ళిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వేలాది క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉన్నట్లు గుర్తించి పట్టుకున్నారు. ఆయనే స్వతహాగా అక్రమ నిల్వలను పట్టుకోవడంతో ఏపీలో అలజడి మొదలైంది. సివిల్ సప్లే అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.. అక్రమ వ్యాపారం పై అక్కడి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. అయితే ఏపీలో అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట పడటంతో తెలంగాణ నుంచి అక్రమ రవాణా చేస్తున్న కొందరు వ్యాపారులకు గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. అక్కడ వ్యాపారులు సైలెంట్ అవ్వడంతో ఇక్కడ వ్యాపారులలో భయాందోళన నెలకొంది.

**నిరుపేదలకు అందించాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి.. పేదల ఆకలి తీర్చే అన్నపూర్ణగా భావించే రేషన్ బియ్యాన్ని కొందరు వ్యాపారులు అక్రమ దందాకు ఒడిగడుతూ లక్షలు దండుకుంటున్నారు.. చట్టాలలో లోపాలు.. అధికారుల నిర్లక్ష్యం.. పోలీసుల పట్టువీడుపు.. ఫలితంగా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం అక్రమ దందా.. మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది.. ఇది ఎక్కడో జరుగుతుందో అని అనుకుంటే పోరపాటే.. మూడు జిల్లాలకు కేంద్రంగా ఉన్న పాలేరు నియోజకవర్గం నుంచి అక్రమ రేషన్ దందా విచ్చలవిడిగా సాగుతుందనడానికి ఇటీవలే జరిగిన పరిణామాలే నిదర్శనం. ఇటీవలే అక్రమంగా నిల్వ ఉంచి రవాణా చేస్తున్న 180 క్వింటాల రేషన్ బియ్యాన్ని పక్క సమాచారంతో పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన ప్రభుత్వ అధికారులకు కళ్ళు తెరిపించే విధంగా ఉంది. ఈ ఒక్కటే కాదు.. ఇప్పుడే కాదు.. గత పదేళ్ళ నుంచి అక్రమ దందా కొనసాగుతూనే ఉంది. పాలేరు నియోజకవర్గం నుంచి వేలాది క్వింటాల బియ్యం ఆంధ్ర రాష్ట్రానికి రవాణా అవుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇంత జరుగుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు.. సివిల్ సప్లే ఎందుకు మౌనంగా ఉంటుంది..? బియ్యం అక్రమ రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఒక వైపు హెచ్చరిస్తున్నప్పటికి వ్యాపారులు తమ అక్రమ వ్యాపారం ఎందుకు కొనసాగిస్తున్నారు.. వారి వెనుక పాత్రధారులేవరు..? సూత్రధారులు ఎవరూ...? రేషన్ బియ్యం అక్రమ దందా పై "మహా" రిపోర్టర్ అందించే ప్రత్యేక కథనం..**

**పాలేరు, డిసెంబర్ 16,మహా:** మూడు జిల్లాలకు సరిహద్దు ప్రాంతం.. మూడు రాష్ట్రాలకు రవాణా సౌకర్యం అందించే మధ్య కేంద్రం.. అమాత్యులు పాలించి నియోజకవర్గం... సామాజిక చైతన్యం కలిగి, ఎన్నో వనరులు కల్గిన ప్రాంతం.. రెండు నదుల నీళ్లు పారే సంగమం.. ఎంతో అభివృద్ధి కి పేరుందిన పాలేరు నియోజకవర్గంలో కొందరు మచ్చలా మారారు. బిందెడు పన్నీరులో చిటికెడు విషపు చుక్క వలే అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్న పాలేరు నియోజకవర్గంలో కొందరు వ్యాపారులు అక్రమ దందా చేస్తూ చెడ్డ పేరు తీసుకోస్తున్నారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తున్నారు.. పాలేరు నియోజకవర్గం లోని అనేక పల్లెలో రేషన్ బియ్యం ను కొనుగోలు అక్రమంగా ఆంధ్ర ప్రాంతానికి రవాణా చేస్తున్నారు. అనేకసార్లు పోలీసులు, సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నప్పటికీ వ్యాపారుల అక్రమ దందా ఆగడం లేదు. చట్టాల్లో ఉన్న కొన్ని దారులను వెతుక్కుని, పేద ప్రజల అవసరాలను క్యాష్ చేసుకుం టున్నారు. లక్షల్లో దండుకుంటు న్నారు.

### పాలేరు నియోజకవర్గంలో అక్రమ వ్యాపారం..

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి, నేలకొండపల్లి,ఖమ్మంరూరల్, తిరుమలాయపాలెం మండలాల్లో రేషన్ బియ్యం అక్రమ దందా మూడు పువ్వులు వారు కాయలుగా వర్ధిల్లుతుంది. కొందరు వ్యాపారులు గ్రామాల్లో తిరిగి ప్రజల నుంచి కొనుగోలు చేసి అక్రమ వ్యాపారం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఉచితంగా బియ్యాన్ని ఒక్కొక్కరికి ఆరు కేజీలు చొప్పున పంపిణీ చేస్తుండగా వ్యాపారులు ప్రజల నుంచి రూ. 10 నుంచి రూ. 15 చొప్పున కొనుగోలు చేసి, ఆంధ్రకు సరిహద్దులో ఉన్న మండలాల్లో నిల్వ ఉంచి ఒక్కసారిగా లారీలలో కాకినాడ, కర్నూలు ఇతర ప్రాంతాలకు రవాణా చేసి లక్షల రూపాయలను దండుకుంటున్నారని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవంగా పోలీసులు, సివిల్ సప్లై అధికారులు అప్పుడప్పుడు దాడులు చేసి పట్టుకుం టున్న, అక్రమ వ్యాపారం ఆగడం లేదు. ముఖ్యంగా కూసుమంచి, తిరుమలాయపాలెం మండలంలో అక్రమ వ్యాపారం ఎక్కువ జరుగుతున్నట్లు తెలుస్తోంది. గత పదేళ్ళ టిఆర్ఎస్ పరిపాలనలో పోలీసులు అధికారులు అక్రమ వ్యాపారాన్ని చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో అక్రమ వ్యాపారం విచ్చలవిడి తనం పెరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై అనేక దపాలుగా విమర్శలు వచ్చినప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడంతో వ్యాపారులు అక్రమ దందాను కొనసాగిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రేషన్ బియ్యంను అక్రమం వ్యాపారం కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై, పోలీస్, రెవెన్యూ వారికి హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు స్పందించిన పోలీసులు అధికారులు అక్రమ నిలువలను గుర్తించి పట్టుకుంటున్నారు. అసలు పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం ఎందుకు పక్కదారి పడుతుందనేది ఎవరికి అంతుబట్టడం లేదు. ఈ అక్రమ వ్యాపారం వెనకాల ఎవరెవరు పాత్ర ఉంది. ఆ వ్యాపారులకు ఎవరు సపోర్ట్ చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### అక్రమ వ్యాపారం వెనక రేషన్ డీలర్ల పాత్ర ఉందా..?

రేషన్ బియ్యం అక్రమ దందా వెనక రేషన్ డీలర్ల పాత్ర కొంతైనా ఉండి ఉంటుందనే విమ్మర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాల్లో కొంతమంది రేషన్ డీలర్లు వ్యాపారులకు సహకరిస్తున్నట్లుగా విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. డీలర్లతో కుమ్మక్కైన కొందరు వ్యాపారులు రేషన్ షాపులకు దగ్గరగా ఉండే ఓ ఇంట్లో మకాం వేసి, రేషన్ షాపులో కొనుగోలు చేసిన బియ్యాన్ని లబ్ధిదారుల వద్ద నుంచి రూ.10 నుంచి 15 రూపాయలు చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. లబ్ధిదారులు కూడా డబ్బులకు రేషన్ బియ్యాన్ని అమ్మేస్తున్నారు. దీంతో కనీసం బియ్యం లబ్ధిదారుల ఇండ్లకు కూడా చేరకుండానే కొనుగోలుదారులు ప్రజలకు డబ్బులను ఎరగా వేసింది కొనుగోలు చేసి అర్ధరాత్రి సమయంలో నిల్వ చేసే ప్రాంతానికి తరలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

### పట్టించుకోని అధికారులు..

పాలేరు నియోజకవర్గంలో గత పదేళ్ళుగా రేషన్ బియ్యం అక్రమ దందా కొనసాగుతోంది. బియ్యం అక్రమ రవాణా పై దృష్టి పెట్టే సివిల్ సప్లే, రెవెన్యూ శాఖను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేయడం, ఉన్న కొంత మంది అధికారులపై అధిక భారం పడటంతో అక్రమ వ్యాపారంను అధికారులు అరికట్టలేకపోయారనే విమ్మర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో పలుమార్లు అక్రమ వ్యాపారులను పట్టుకున్నప్పటికీ సరైన చర్యలు తీసుకోకపోవడంతో వ్యాపారులు మరింతగా రెచ్చిపోతున్నారని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం పాలేరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రేషన్ బియ్యం అక్రమ రవాణాపై దృష్టి సారించి గత కొద్ది నెలల క్రితమే పోలీసులకు, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అక్రమ రవాణా చేస్తున్న ఏ ఒక్కరైనా వదిలేది లేదని హెచ్చరించారు. అధికారులు, పోలీసులు అక్రమ వ్యాపారం పై దృష్టి సారించాలని, తనిఖీలు చేయాలని ఆదేశించారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అధికారులకు, పోలీసులకు పని ఒత్తిడి వల్ల గ్రామ స్థాయిలో బియ్యం అక్రమ రవాణా పై దృష్టి పెట్టలేక పోతున్నట్లు తెలుస్తోంది. అయితే మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవ చూపి రేషన్ బియ్యం అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని, వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.. మరీ మంత్రి స్పందిస్తారా..? వేచి చూడాల్సిందే..?

Follow: @ANNTELUGU
17-12-2024
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# రుణమాఫీపై ప్రభుత్వం తప్పుడు ప్రచారం

## రైతు బరోసా తక్షణం అమలు చేయాలి.. పేదలందరికీ రూ.12వేలు ఇవ్వాలి



**ఖమ్మం డిసెంబర్ 16, మహా:** రైతు రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని రూ.2 లక్షల లోపు రుణాలున్న రైతుల్లో ఎక్కువ మంది మాఫీ జరగలేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపిచారు. రాష్ట్ర వ్యాపితంగా 50 లక్షల మంది రైతులుంటే అందులో 50 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని రూ.2 లక్షల లోపుఉన్న రైతులలో కూడా వివిధ కారణాలతో మాఫీని నిలుపుదల చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ రైతు సంఘం పిలుపుమేరకు సోమవారం ఖమ్మం జిల్లా వ్యాపితంగా మండలకేంద్రాల వద్ద ధర్నాలు నిర్వహించారు. ఖమ్మం రూరల్ అర్బన్, రఘునాదం మండల కేంద్రాలవద్ద జరిగిన ఆందోళనలలో పాల్గొన్న హేమంతరావు మాట్లాడుతూ పాస్పుస్తకాలు లేవని, కుటుంబ సభ్య సంఖ్య సరిపోలేదని రుణమాఫీని నిలుపుదలచేశారని మరణించిన రైతులకు సంబంధించి రుణమాఫీ జరగలేదన్నారు. 4వ దఫా రూ.3 వేల కోట్ల రుణమాఫీ చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంకా రైతుల ఖాతాలలో జమకాలేదన్నారు. రైతు బరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం ఊరిస్తుందని అమలుకు వాయిదాలు పెడుతుందని ఆరోపించారు. సంవత్సర కాలంగా రైతు బరోసా లేదని నవంబర్, డిసెంబర్ అంటూ వాయిదాలు వేసి ఇప్పుడు సంక్రాంతి అంటున్నారని రైతుబరోసాను రైతుల ఖాతాలలో వెంటనే జమచేయాలన్నారు. రైతు బీమా అమలు చేయడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందని హేమంతరావు తెలిపారు. ధాన్యం, పత్తి కొనుగోళ్లలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తున్నదని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని తేమ పేరుతో కొర్రీలు పెడుతున్నారని వారు తెలిపారు. దేశవ్యాపితంగా రైతాంగ ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నారని ఢిల్లీ సరిహద్దులలో జరుగుతున్న రైతాంగం పోరాటం బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, లాఠీచార్జీలు చేయడం నిలిపివేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. ఖమ్మం రూరల్ మండల కార్యాలయం ముందు జరిగిన ఆందోళనలో సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, రైతు సంఘం నాయకులు మిడికంటి చిన్న వెంకటరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, పాసంగుల చందర్రావు, బానోత్ రామ్మోటి, మిడికంటి పెద్ద వెంకటరెడ్డి, మామిడి సుర్యనెడ్డి, వెన్నం భాస్కర్, శ్రీనాధరెడ్డి, వెంపటి రాము పాల్గొనగా అర్బన్ కార్యాలయం ముందు ధర్నాలో సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులు ఎస్. కె. జానిమియా, మహ్మద్సలాం, వగడాల మల్లేష్, మేకలశ్రీనివాసరావు, నాయకులు యానాలి సాంబశివరెడ్డి, నూనెశశిధర్, ఎస్.కె. సైదా, పోటుపూర్ణచందర్రావు, జ్వాలా నర్సింహారావు,

## సాంకేతిక విద్యాశాఖ నిర్ణయంపై విద్యార్థుల ఆందోళన



**ఖమ్మం సిటి , డిసెంబర్ 16,మహా:** ఖమ్మం పట్టణంలో గత 50 సంవత్సరాలుగా సాంకేతిక విద్యాశాఖ నిర్వహిస్తున్న టైప్ రైటింగ్, షార్ట్ హ్యాండ్ పరీక్షల కేంద్రం మార్పు ప్రతిపాదనపై విద్యార్థులు, అధ్యాపకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఆరునెలలకు నిర్వహించబడే ఈ పరీక్షలలో ఖమ్మం జిల్లాకు చెందిన సుమారు 600 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటున్నారు. అయితే, సాంకేతిక విద్యాశాఖ తీసుకున్న తాజా నిర్ణయంతో జనవరి 2025 పరీక్షలకు సంబంధించి ఖమ్మం పట్టణంలోని పరీక్ష కేంద్రాన్ని 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు మార్చడం విద్యార్థులకు తీవ్ర నిరాశను కలిగించిందన్నారు. ఖమ్మం పట్టణంలో అనేక ప్రభుత్వ కళాశాలలు, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలు అందుబాటులో ఉండటంతోపాటు సౌకర్యాలు సైతం ఉన్నప్పటికీ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లేకపోవడం అనే కారణంతో పరీక్ష కేంద్రాన్ని తరలించినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం ఈ విషయంలో తగిన చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. శాంతియుతంగా సమస్య పరిష్కారం కోసం ప్రయత్నిస్తామని, అవసరమైతే నిరసనలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా కోటేశ్వరరావు ఎన్నిక

**ఎర్రుపాలెం, డిసెంబర్ 16, మహా :** ఖమ్మం జిల్లా ఆరో మహాసభలు సత్తుపల్లి కేంద్రంగా డిసెంబర్ 14 ,15 తేదీల్లో వైభవంగా జరిగినాయి. ఈ సమావేశాల్లో విద్యారంగానికి సంబంధించిన అనేక నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, నూతన విద్యా హక్కుచట్టంను రద్దు చేయాలని ,అలాగే గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల టైం టేబుల్ మార్చాలని, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పై వర్తింపజేయాలని పలు డిమాండ్లతో సమావేశం జరిగింది. రెండో రోజు జిల్లా కమిటీ ఎన్నిక సందర్భంగా ఎర్రుపాలెం మండలం మామునూరు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న అనుమోలు కోటేశ్వరరావుని జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు రత్నమ్మ, కోశాధికారి సైదారావు, మండల కార్యదర్శి జీవన్ బాబు, భారత్ మారబత్తుల నాగేశ్వరరావు, మురళి, ఖాజా మొహిద్దిన్, పుల్లారావు, సుధాకర్ తదితరులు వారిని అభినందించడం జరిగింది.

## క్రీడలు జీవితంలో భాగం కావాలి: కలెక్టర్ జితేష్ వి.పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం మహా :** ప్రతి ఒక్కరూ క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల ద్వారా మెడల్స్ సాధించడం కంటే ఆటలను ఆడుతూ ఆస్వాదించడంలో ఎంతో ఆనందం దాగి ఉంటుందని అన్నారు. సీఎం కప్ ద్వారా గ్రామీణ స్థాయిలో క్రీడాకారులు రాణించి, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ ద్వారా బహుమతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించామని ఇందుకోసం అవసరమైన నిధులను సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యుగంధర్ రెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నరేష్,జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరందామరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు కమలారాణి, రమేష్, శ్రీధర్, ఉదయ్, కాశీ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు....

## సింగరేణిలో భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

**మణుగూరు, డిసెంబరు 16, మహా :** ఐటీడీఏ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాలు అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు సింగరేణిలో భూ నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో అధికారులకు హెచ్ డేవిడ్ రాజు సహాయ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రాలు అందజేసినట్లు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంట్, ఇతర సింగరేణి సివిల్ , పర్చేస్ విభాగపు పనులలో పలు ఖాళీలు ఉన్నాయి. అయితే కాంట్రాక్టర్లు అట్టి పనులను గుట్టు చప్పుడు కాకుండా అమ్ముకుంటున్నారు. సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ పనులలో కాంట్రాక్టర్ అమ్ముకున్న విషయాన్ని సాక్షాధారాలతో సహా నిరూపించాను. దయచేసి ఎస్ఎంఎస్ ప్లాంట్, ఇన్ చార్జ నరసింహస్వామి,ఓసి-2 ఆయిల్ బ్యారెల్స్ లోడింగ్ అన్ లోడింగ్ (కాంట్రాక్టర్ మునిగల రమేష్ బాబు) ఇతర పనులలో మణుగూరు ఓసి ప్రభావిత గ్రామమైన తిర్లాపురం గ్రామ నిరుద్యోగులకు తొలి కొత్త మల్లేపల్లి, న్యూ ఎగ్గడిగూడెం, అయోధ్యనగర్, కొత్త కొమ్ముగూడెం, కొత్త కొండాపురం, కొత్త పద్మగూడెం, మదీనానగర్, రైల్వే స్టేషన్ బీసీ కాలనీ, జయశంకర్ నగర్, కెసిఆర్ నగర్ గ్రామాలకు చెందిన నిర్వాసిత కుటుంబాల నిరుద్యోగులకు కూడా ఉపాధి కల్పించే విధంగా పైన తెలిపిన పిడిఎఫ్ లతోపాటు పిపిలు సింగరేణి కార్మికుల వారసులు స్థానికులకు ఓబి కంపెనీలలో (దుర్గా, మహాలక్ష్మి) 80% ఉపాధి కల్పించే విధంగా తమరు న్యాయం చేయాలని కోరుతున్నాను.

## గిరిజనుల సాంస్కృతిక, సాంప్రదాయాలు ప్రాచుర్యంలోకి తీసుకురావాలి...

**భద్రాద్రి కొత్తగూడెం, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆదివాసి సంస్కృతి అనువుగా ఉన్న మండలాల్లోని గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలను అభివృద్ధి చేసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ప్రాచుర్యంలోకి తీసుకొని వచ్చి ప్రపంచానికి తెలిసే విధంగా రైన్ వాటర్ టీం, స్టూడియో పంచతంత్ర బృందాలు పర్యటిస్తున్నట్లు రైన్ వాటర్ ప్రాజెక్ట్ ఫౌండర్ సీఈవో కల్పనా రమేష్ అన్నారు. సోమవారం నాడు జిల్లాలోని ఆదివాసి గిరిజనుల ఆచార వ్యవహారాలు సాంస్కృతిక సాంప్రదాయాలు అంతరించిపోకుండా ప్రపంచానికి తెలిసే విధంగా జిల్లాలోనీ పాతకాలపు గిరిజన గ్రామాలు అభివృద్ధి చేయడం కోసం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక శ్రద్ధ, గిరిజన తెగలపై ఉన్న ప్రేమానురాగాలు వారి సాంప్రదాయాలు వృద్ధిలోకి రావడానికి ప్రత్యేక సంకల్పంతో రైన్ వాటర్ టీం, స్టూడియో పంచతంత్ర బృందాలను పర్యాటక స్థలాలుగా గుర్తించిన మండలాల్లోని గ్రామాలను పరిశీలిస్తున్నట్లు అన్నారు.

## గ్రామాల్లో దుమ్ము ధూళి తోప్రజల అవస్థలు..

**మణుగూరు, డిసెంబర్ 16, మహా :** మణుగూరు మున్సిపాలిటీని గ్రామపంచాయతీలుగా మార్చాలని ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం అమలు జరపాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుల్లోజు అయోధ్య డిమాండ్ చేసారు. మణుగూరు మున్సిపాలిటీ గ్రామాల్లో, సింగరేణి ఎఫెక్టెడ్ ఏరియాలలో జిల్లా కలెక్టర్ పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీకుమారి, పట్టణ కార్యదర్శి దుర్గల సుధాకర్, ఏఐటియుసి మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు తోట రమేష్, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# క్రీడా సంబరం



**ఖమ్మం సిటి, డిసెంబరు 16, మహా:** ఖమ్మం జిల్లా యువజన ,క్రీడా శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్-2024 క్రీడా పోటీలు ఘనంగా జరిగాయి. ఈ పోటీలు 2028 ఒలింపిక్స్ ను దృష్టిలో ఉంచుకుని యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక ప్రతిభ కలిగిన క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. సీఎం కప్-2024 క్రీడల్లో 870 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ముఖ్యంగా కబడ్డీ, వాలీబాల్, టేబుల్ టెన్నిస్ వంటి క్రీడలకు భారీ స్పందన లభించింది. కరాటే విభాగంలో పురుషులు 24, మహిళలు 12, సహాయకులు 10, మొత్తం 46, టేబుల్ టెన్నిస్ విభాగంలో పురుషులు 46, మహిళలు 19, మొత్తం 65,ఈత పోటీల్లో పురుషులు 24, మహిళలు 6, మొత్తం 30,బాస్కెట్ బాల్ విభాగంలో పురుషులు 61, మహిళలు 4, మొత్తం 65, కబడ్డీ పోటీల్లో పురుషులు 286, మహిళలు 47, మొత్తం 333,వాలీబాల్ విభాగంలో పురుషులు 281, మహిళలు 45, మొత్తం 326,రెస్లింగ్ లో పురుషులు 4, సహాయకులు 1, మొత్తం 5 చొప్పున 870 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, ముఖ్య అతిథుల సమక్షంలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో క్రీడా పట్ల అవగాహన పెరగడంతో పాటు, స్థానిక క్రీడాకారులకు జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం లభించింది.జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి శ్రీకాంత్ పాషా , ఇతర అధికారులు క్రీడా నిర్వాహకులు కార్యక్రమ విజయానికి కృషి చేశారు. క్రీడా నిర్వహణ, పరీక్షలు సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమాలు సజావుగా జరిగాయి.

## రేపు సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభలు



**ఖమ్మం, డిసెంబర్ 16, మహా:** సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభలు సత్తుపల్లి పట్టణంలో ఈనెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. మొత్తం ఈ మహాసభలకు 600 మందికి పైగా ప్రతినిధులు, పరిశీలకులు హాజరవుతారని చెప్పారు. సీపీఐ (ఎం) అంటేనే నిత్యం పోరాటాలని తెలిపారు. భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించుకునేందుకు ప్రతి మూడేళ్లకోసారి గ్రామం నుంచి జాతీయస్థాయి వరకు మహాసభలు నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునే సంస్కృతి ఒక్క సీపీఐ (ఎం) పార్టీకే ఉందని స్పష్టం చేశారు.

### శాఖ నుంచి జాతీయస్థాయి వరకు కార్యవర్గం

**సీపీఐ (ఎం) గ్రామ శాఖ నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతి మూడేళ్లకోసారి మహాసభలు నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకునే ఆనవాయితీ దేశంలో సీపీఐ (ఎం) పార్టీకి మాత్రమే ఉందన్నారు. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లాలో 516 శాఖ మహాసభలు, 28 మండల, పట్టణ మహాసభలు, ఐదు డివిజన్ మహాసభలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు చెప్పారు. ప్రజా పోరాటాలే కాదు ప్రజలకు సర్వీస్ అందించే విషయంలోనూ సీపీఐ (ఎం) ముందుంటుందని ప్రస్తావించారు. గత ఎనిమిది తొమ్మిది సంవత్సరాలుగా జిల్లాలో ఆరు చోట్ల పార్టీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. విలేకరుల సమావేశంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి, వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై. విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.**

## రైతుల రుణమాఫీ వెంటనే చేయాలి

**కామేపల్లి డిసెంబర్ 16( మహా):** రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ రైతులకు సత్వరమే అమలుపరచాలని తెలంగాణ రైతు సంఘం కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సంఘ నాయకులు ఏపూరిలతాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చకుండా పబ్బం గడుపుతుందని అన్నారు ముఖ్యంగా రైతుల రుణమాఫీ రెండు లక్షల రూపాయలు అందరికీ లబ్ధి చీకూర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కోరారు ఎన్నికల వాగ్దానాలు ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందని రోజుకు ప్రజలకు ప్రభుత్వం అంటే ఇసుక పుట్టించేలా ఉందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నిక డిమాండ్ చేశారు అనంతరం వినతి పత్రం అందజేశారు మండల నాయకులు కటికల సత్యనారాయణ సిర్పూర్ ప్రభాకర్ బండిశీను వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు



### జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు పండితాపురం విద్యార్థి ఎంపిక

**కామేపల్లి డిసెంబర్ 16 (మహా )** సోమవారం. పండితాపురం గ్రామానికి చెందిన రోహిత్ శర్మఈ నెల 13 14 15 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ క్రీడా మైదానంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొని తన క్రీడా నైపుణ్యానికి ప్రదర్శించి జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు ఈనెల 26 నుండి 30 వరకు ఉత్తరప్రదేశ్లోని మధుర జిల్లా కేంద్రంలో పాల్గొని ఆల్ రౌండర్ గా తన ప్రదర్శన కనుపరుచడానికి సిద్ధంగా ఉన్నాడు అందుకు పండితాపురం గ్రామస్తులందరూ సంతోషం వ్యక్త పరుస్తున్నారు విద్యార్థి బూడిదంపాడు లోని లిటిల్ బర్డ్స్ హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులు



## రైతు ఆగ్రహానికి గురికాక తప్పదు




**ఖమ్మం రూరల్,డిసెంబర్ 16,మహా :** రైతులపట్ల బిఆరెస్ ప్రభుత్వం కనబరిచిన వైఖరినే కాంగ్రెస్ కూడా కొనసాగిస్తే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా హెచ్చరించారు. సోమవారం ఖమ్మం రూరల్ రెవిన్యూ కార్యాలయం ఎదుట సిపిఐ అనుబంధ సంఘమైన (తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ) ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దసరా, దీపావళి సంక్రాంతి అని తాప్సారం చేయకుండా... సాగు చేసుకునే రైతులందరికీ రెండు పంటలకు కలిపి రూ.15 వేల చొప్పున రైతు భరోసాను ఒక్కో ఎకరానికి అందజేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో అన్ని రకాల ఓట్లకు బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు సన్న రకం వడ్లకు మాత్రమే ఇస్తామని చెప్పడం సరికాదన్నారు. అకాల వర్షాలతో వరదలు వల్ల ఖమ్మం మున్నేటి ప్రాంతంలో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ రూరల్ మండలం పార్టీ కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, జిల్లా పార్టీ సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, రైతు సంఘం నాయకులు బానోతు రామకోటి, మామిడి సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు

## దేవాలయం అభివృద్ధికి పాటుపడుతాం



**నేలకొండపల్లి, డిసెంబర్ 16 మహా:** దేవాలయం అభివృద్ధి కి పాటుపడుతామని శ్రీసీతామచంద్రాస్వామి దేవస్థానం నూతన కమిటి పాలకవర్గం పేర్కొంది. మండలం లోని మంద్రాజుపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ గా బొర్రా కృష్ణారావు, సభ్యులు గా తుమ్మా ఉపేందర్రావు, నెల్లూరి రంగనాయకమ్మ. జిల్లా ఉపేందర్, గుండు వెంకన్నలు సోమవారం ప్రమాణాస్వీకారం చేశారు. వీరి చేత దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, కార్యదర్శి శ్రీకాంత్ లు ప్రమాణాస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గం సభ్యులు మాట్లాడారు..దేవాలయం అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. మార్కెట్ కమిటీచైర్మన్ సీతారాములు, కాంగ్రెస్ నాయుకులు నాగేశ్వరరావు. గోవిందరావు, రమేష్, భద్రయ్య పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు అభినందనలు



**నేలకొండపల్లి, డిసెంబర్ 16 మహా:** మండల కేంద్రం లోని దంపతులు హత్య కేసు ను చేధించిన పోలీస్ అధికారులకు వాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. సోమవారం ఒక ప్రకటన ను విడుదల చేశారు. హత్య కేసు ను తక్కువ సమయంలో చేదించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సీపీ సునీల్గత్, ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ సంజీవ్, ఎస్సై పి.సంతోష్ లతో పాటు పాల్గొన్న ప్రతీ పోలీస్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రజలు పోలీసుల సూచనలు, పాటించి అప్రమతంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

Follow @ANNTELUGU
17-12-2024
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక



# బాబోయ్.. చలి

## మూడు రోజులుగా పెరిగిన చలి తీవ్రత.. పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**మహా ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గత కొద్ది రోజులుగా తగ్గుముఖం పట్టిన చలి గత మూడు రోజులుగా మళ్ళీ వణికిస్తుంది. మెల్లగా పగటి ఉష్ణోగ్రతలు కూడా తగ్గిపోవడంతో చలి తీవ్రత పెరుగుతుంది. దీంతో ప్రజలు గజ గజ వణికిపోతున్నారు. రాత్రుల సమయాల్లో చలికి తట్టుకోలేక ఇళ్ల నుంచి బయటకు రాలేకపోతున్నారు. పట్టణం, గ్రామం అనే తేడా లేకుండా ప్రజలు చలికి వణికిపోతున్నారు. శీతల గాలులతో సాయంత్రం కాకముందే వాతావరణం చల్లగా మారిపోతొంది. రాత్రి గడిచేకొద్దీ మరింత చల్లగా మారి జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ సమయంలో బయట కు రావాలంటేనే ప్రజలు జంకు తున్నారు. వెచ్చదనం కోసం తపించి పోతున్నారు. జిల్లాలోని అనేక ప్రాంతాలలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు, అన్ని చోట్లా శీతల గాలులు వీస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వాతావరణంలో సంభవించిన పెను మార్పుల కారణంగా పదేండ్లలో ఎన్నడూ లేని విధంగా చలిపులి పంజా విసురుతున్నది. పగటి ఉష్ణోగ్రత లు కనిష్ఠంగా పడిపోయాయి. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 25 డిగ్రీల సెల్సి యస్ దాటడం లేదు. రాత్రివేళ 18-19 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేకువజాము మొదలు దట్టమైన పొగమంచు కమ్మేస్తూ ఉదయం 9 గంటలు దాటినా చలి తీవ్రత తగ్గడం లేదు. సెద్దర్లు కప్పుకున్నా..స్వెటర్లు వేసుకున్నా.. మంకీ క్యాపు పెట్టుకున్నా.. మఫ్లర్లు కట్టుకున్నా.. ప్రజలు గజగజ వణికిపోతున్నారు. వ్యవసాయ భూములుండే గ్రామీణ ప్రాంతాల్లో చలి ప్రభావం మరింత ఎక్కువగా ఉంది. ఈ క్రమంలో చలి కారణగా ప్రజలు జలుబు, దగ్గు,ఆయాసం, బారిన పడుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు తీవ్ర ఇబ్బంది పడు తున్నారు. చాలా మంది శ్వాసనాళాలు మూసుకు పోయి ఉపిరాడక ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అదే సమయంలో ఒక రకమైన ఇన్ఫ్లుయెంజా వైరస్ కూడా ఈ సీజన్లో వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శీతల గాలుల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.ఉన్ని దుస్తులు ధరించి చలి నుంచి రక్షణ పొందాలని, ఆహారం వేడిగా ఉన్నప్పుడే భుజించాలని వారు సూచిస్తున్నారు.

### ఆసుపత్రులకు పెరిగిన రోగులు

చలి తీవ్రత ఒక్కసారిగా పెరడంతో దాని ప్రభావం చిన్నారులు, వృద్ధులపై పడుతోంది. దీంతో వారు జలుబు, దగ్గు, జ్వరం భారిన పడుతున్నారు. మధ్య వయస్కులకు కూడా సుస్తీ చేస్తుండడంతో శీతాకాలం వ్యాధుల భయం మొదలైన సంకేతాలనిస్తున్నాయి. ఆసుపత్రులకు రోగుల సంఖ్య పెరుగుతుండడమే ఇందుకు నిదర్శనంగా కనిపిస్తుంది. ఈ కాలంలో చిన్నారుల్లో ముఖ్యంగా ఊపిరితిత్తుల సమస్యలు ఉత్పన్నమై న్యుమోనియా లక్షణాలు కన్పిస్తున్నాయంటూ వైద్యులు చెబుతున్నారు. జలుబు, దగ్గు, ఆస్తమా, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్, గుండె సంబంధిత సమస్యలు, కీళ్ల నొప్పులు, శరీరంలోని అన్ని అవయవాకు రక్త ప్రసరణ తగ్గడం వంటి లక్షణాలున్న రోగులు అధికంగా ఆసుపత్రులకు వస్తున్నట్లు వారు వివరిస్తున్నారు.

### ఉన్ని దుస్తులకు భలే గిరాకీ..

చలి పెరుగడంతో శీతాకాలం దుస్తులకు గిరాకీ పెరిగింది. రోడ్డు పక్కల ఉన్ని దుస్తుల షాపులు కోకొల్లలుగా వెలిశాయి. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి మరీ వ్యాపారాన్ని నడుపుతున్నారు. అన్ని వయస్కుల వారికి అనుగుణంగా స్వెటర్లు, జర్కిన్ లు, మంకీటోపీలు అందుబాటులో ఉన్నాయి. దుకాణాల్లో కన్నా తక్కువ ధరకు లభిస్తుండడంతో వినియోగదారులు ఎక్కువగా ఫుట్పాత్ వెంట అమ్ముతున్న వస్త్రాలనే కొంటున్నారు. చలి ఎక్కువగా ఉండడంతో ఈసారి ఉన్ని దుస్తుల వ్యా పారం బాగా ఉన్నదని వ్యాపారులు పేర్కొంటున్నారు.



## ముదిగొండ పిహెచ్సిని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

**ముదిగొండ డిసెంబర్ 16(మహా న్యూస్ ):** మండల కేంద్రమైన ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పిహెచ్సి)ను జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ సైదులు సోమవారం అకస్మికంగా సందర్శించారు.ఈసందర్భంగా ఆయన ఆసుపత్రి రికార్డులతోపాటు,ఫార్మసీ, ల్యాబ్ ను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజల అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు.ఈకార్యక్రమంలో సిహెచ్ఓ మధుసూదన్ రావు,ఫార్మసిస్ట్ సత్యవతి,స్టాఫ్ నర్స్ కుమారి,ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డిబోయిన రామారావు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 23 వరకు సాగర్ జలాలు..!

**ఖమ్మం, డిసెంబరు 16, మహా:** నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల షెడ్యూల్ ను ఎన్ఎస్పీ సూపరింటెండింగ్ ఇంజనీర్ సోమవారం విడుదల చేశారు.నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని రైతుల సాగు అవసరాల కోసం ఇరిగేషన్ శాఖ డిసెంబర్ 15 నుండి ఏప్రిల్ 23, 2025 వరకు నీటి విడుదల షెడ్యూల్ను ప్రకటించింది. మొత్తం 7 దశలుగా వ్యవసాయానికి అవసరమైన నీటిని విడుదల చేయనున్నారు. మొదటి విడత డిసెంబర్ 15 నుండి జనవరి 11 వరకు 27 రోజుల పాటు నీరు అందుబాటులో ఉంటుంది. దీని తరువాత జనవరి 19న రెండవ విడత ప్రారంభమై జనవరి 28 వరకు కొనసాగుతుంది. మూడవ దశ ఫిబ్రవరి 5న ప్రారంభమై ఫిబ్రవరి 14 వరకు కొనసాగుతుందని, నాలుగవ దశ ఫిబ్రవరి 22న ప్రారంభమై మార్చి 3 వరకు కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఐదవ దశ మార్చి 11 నుండి మార్చి 20 వరకు, ఆరవ దశ మార్చి 28 నుండి ఏప్రిల్ 6 వరకు కొనసాగుతుంది. చివరి విడతగా ఏప్రిల్ 14న ప్రారంభమై ఏప్రిల్ 23, 2025న పూర్తవుతుందని వెల్లడించారు. ఈ విడుదలతో వ్యవసాయ పనులను సమయానికి పూర్తి చేసుకోవాలని, నీటి వినియోగం ప్రణాళికాబద్ధంగా చేసుకోవాలని ఇరిగేషన్ శాఖ రైతులకు సూచించింది.

## శబరిమలై కి పయనమైన అయ్యప్పలు...




**గుండాల, డిసెంబరు 16, మహా :** స్వాములు 41 రోజులకు పైబడి అయ్యప్ప దీక్ష చేసి ఇరుముడి కట్టుకొని శబరిమలై కి బయలుదేరారు. సోమవారం మండల కేంద్రంలో ని రామాలయంలో హోమం నిర్వహించి అయ్యప్పకు అభిషేకం నిర్వహించారు. భక్తులు గ్రామస్తుల మధ్య మాల ధరించిన స్వాముల ఆధ్వర్యంలో రామాలయ అర్చకులు వెంకన్న సనత్ హోమం నిర్వహించి, నటరాజ్ అయ్యప్పకు అభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం నటరాజ్ గురుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు ఇరుముడి కట్టారు. అనంతరం స్వాములు ఇరుముడిని ఎత్తుకొని మండల కేంద్రంలోని పురవీధులలో నగర సంకీర్తన చేశారు. అయ్యప్ప శరణు గోసుతో సంకీర్తన చేసుకుంటూ శబరిమలై కి పయనమై బయలుదేరారు. ఈ కార్యక్రమంలో రవి, సురేష్, యాకరాజు, లక్ష్మణ్, నాగరాజు, సురేష్, కృష్ణ, శ్రీను, ముఖేష్ , సుమన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న డాక్టర్ కోటా రాంబాబు



**మధిర, డిసెంబర్ 16, మహా:** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు సోమవారం పలు కార్యక్రమాలకు హాజరయ్యారు ముందుగా మండల పరిధిలోని నిదానపురం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ బాధాకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి ఆయన ప్రత్యేకంగా హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం స్వాములందరు క్షేమంగా వెళ్లి అయ్యప్ప స్వామి దర్శించుకుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు అనంతరం నియోజకవర్గ పరిధిలోని ఎరుపాలెం మండలం జమలాపురం గ్రామంలో క్రీస్తు దేవాలయ నూతన ప్రతిష్ట మహోత్సవానికి ఆయన హాజరై స్థానిక సంఘస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## ప్రశాంతంగా గ్రూప్ -2 పరీక్షలు



**ఖమ్మం, డిసెంబర్-16:మహా:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 15, 16 నాడు 2 రోజుల పాటు నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లాలో 28 వేల 101 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యేందుకు వీలుగా మొత్తం 85 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు, ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. అంతకుముందు సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ స్థానిక ఎస్ఆర్-బిజిఎన్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రతి అభ్యర్థికి ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ లను పబ్లిక్ సర్వీస్ కమీషన్ తయారు చేసిందని, పరీక్షలకు అభ్యర్థి రాకపోయినా సంబంధిత అభ్యర్థి బెంచ్ పై ఓఎంఆర్ షీట్ పెట్టారో లేదో కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధాలను వీడండి సాధారణ జీవనం గడపండి

## లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డులు అందించిన ఎస్పీ

**చర్ల,మహా :** నిషేధిత మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ ఇటీవల జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన ఏడుగురు సభ్యులకు ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డు నగదులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం అందజేశారు.బీజాపూర్ జిల్లా,పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్రేల్ గ్రామానికి చెందిన పొడియం మంగు అలియాస్ దేవేందర్ కి రూ,4 లక్షలు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల మండలంలోని కొరకట్పాడు గ్రామానికి చెందిన మడకం అడిమె అలియాస్ అనూష రూ,4 లక్షలు,కిష్టారంపాడు గ్రామానికి చెందిన వ్యక్తి లక్ష్మయ్య అలియాస్ కల్లు కి లక్ష రూపాయలు, ఆళ్లపల్లి మండలం, అడవిరామారం గ్రామానికి చెందిన మడకం ఇడుమయ్య అలియాస్ మహేష్ కు లక్ష రూపాయలు, ఆంధ్రప్రదేశ్, అల్లూరి సీతారామరాజు జిల్లా ,ఎటపాక మండలం,గొల్లగుప్ప గ్రామానికి చెందిన కోరం సోమయ్య అలియాస్ సోమ కు లక్ష రూపాయలు,ఛత్తీస్ ఘడ్, సుకుమా జిల్లా,కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని దోకుపాడు గ్రామానికి చెందిన సొడ్డి పొజ్జి అలియాస్ చిలుక, కు రూ,4 లక్షలు,మడివి సోమిడి అలియాస్ రమ్య కు రూ, 4 లక్షలను ఎస్పీ అందజేశారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ 2023-24 సంవత్సరాల కాలంలో లొంగిపోయిన 26 మంది సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డు నగదులను వారి పునరావాసం కోసం అందజేయడం జరిగిందని తెలియజేసారు.కాలం చెల్లిన సిద్ధాంతాలతో స్వార్ధ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులు అమాయకులైన ఆదివాసీలను బలవంతంగా తమ పార్టీలోకి చేర్చుకుంటూ వారి చేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తున్నారని తెలిపారు. లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులు మరియు సభ్యులు ఆయుధాలను వీడి ప్రజాస్వామ్యబద్దంగా ప్రజల హక్కుల తరుపున పోరాడాలని కోరారు.లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునేవారు తమ బంధుమిత్రుల ద్వారా గానీ, స్థానిక పోలీస్ అధికారుల ద్వారా గానీ లేదా స్వయంగా జిల్లా ఎస్పీ ఎదుట గాని లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరఫున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా పోలీస్ శాఖ తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయి మనోహర్. దుమ్ముగూడెం సిఐ అశోక్ ,చర్ల సీఐ రాజువర్మ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## 26న సిపిఐ భారీ ప్రదర్శనను జయప్రదం చేయండి

**చింతకాని, మహా:** ఈ నెల 26న సిపిఐ శత జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలో జరిగే భారీ ప్రదర్శనను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం చింతకాని సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఖమ్మంలో భారీ ప్రదర్శన రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాత్, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు పార్టీ శత వసంతాల సందర్భంగా అన్ని గ్రామాల్లో పతాకావిష్కరణ చేస్తామన్నారు. పార్టీ శతవసంతాల సందర్భంగా పార్టీ గత చరిత్రను పార్టీ సాధించిన పోరాట విజయాలను నేటి తరాలకు తెలియజేయాలన్నారు ఈ నెల 30న శతజయంతి రాష్ట్రస్థాయి ప్రారంభ సభ నల్గొండ లో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు వేపూరి రవీంద్రబాబు పార్టీ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, జిల్లా సమితి సభ్యులు కూచిపూడి రవి మార్గం శ్రీను పగిడిపల్లి ఏసు నాయకులు తాళ్లూరు యాదగిరి బాలాజీ రావు , పది మల వెంకట నరసయ్య, వేముల జానకిరామయ్య గోగుల ఆది, పెరిక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా 15000 చెల్లించాలి

**చింతకాని, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలైన 2లక్షల రుణమాఫీ, రైతు భరోసా తక్షణమే అమలుచేయాలని తెలంగాణ రాష్ట్రరైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం చింతకాని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీకి సంబంధించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డియాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీకి సంబంధించి ఎటువంటి షరతులు లేకుండా చేయాలని ప్రభుత్వం చెబుతున్న నూరుశాతం రుణమాఫీ జరగలేదన్నారు. లక్షలాది మంది రైతులు రుణమాఫీ కోసం ఆశలు పెట్టుకున్నారన్నారు. దానిని అమలు చేయాల్సిన భాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. చనిపోయినవారికి, పట్టాదారు పాసుపుస్తకంలేని వారికి సాంకేతిక ఇబ్బందులు ఉన్నవారికి రుణమాఫీ అమలు కాలేదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రైతుభరోసా పెట్టుబడి క్రింద ఇచ్చే సహాయం ఖరీఫ్ పూర్తయి రభీ ప్రారంభమైనా నేటికి రైతుభరోసా అందించలేదన్నారు. ప్రభుత్వం తక్షణం ఎటువంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ అమలు చేసి రెండు సీజన్లకు సంభంధించి రైతుభరోసా ఎకరానికి రూ.15000/- అందిచాలన్నారు. వరికి బోనస్ అందరికి అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ తెచ్చిన నల్లచట్టాలను తక్షణమే రద్దుచేయాలని స్వామినాధన్ కమీషన్ సిఫార్సులు అమలుచేయాలని డిమాండ్ చేశారు.

## ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలు

**కొత్తగూడెం, డిసెంబర్ 16, మహా :** ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. ఎక్కడా ఎలాంటి అవాంతరనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా 38 పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు 144 సెక్షన్ అమలు చేశారు. జిల్లాలో 13,466 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా, మొదటి రోజు ఆదివారం రెండు సెషన్లలో పరీక్షకు 12,572 మంది హాజరయ్యారు. ఇక రెండవ రోజు సోమవారం రెండు సెషన్లలో 12343 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో గల సెంట్ మేరీస్ హై స్కూల్లో పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## ఆదివాసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదు

**చర్ల, మహా:** ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండల వ్యాప్తంగా ఉన్న 22 ఆదివాసీ గ్రామాల గిరిజనులకు ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు వెంటనే మంజూరు చేయాలని లేకపోతే దశల వారి పోరాటాలకు వెనకాడబోమని సి పి ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పి. శ్రీనివాస్ కు 22 గ్రామాల ఆదివాసీలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆదివాసి గ్రామాలలో నివసిస్తున్న ఆదివాసీలకు ఓటు హక్కు కల్పించి తమ ఓట్లను సద్వినియోగపరుచుకునే రాజకీయ నాయకులకు, విద్య, వైద్యం, త్రాగు, సాగునీరు అందించే అధికారులు ఆదివాసీల బతుకు భవిష్యత్తు కొరకు తీసుకోవాల్సిన నిర్ణయాలు తీసుకోవట్లేదని మచ్చా వెంకటేశ్వర్లు విమర్శించారు.అంగన్వాడీలు ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేసి ఉన్నత విద్య వరకు చదువుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుల కోసం వెళ్లేందుకు అవసరమైన కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వడంలో అటు ప్రభుత్వం ఇటు ప్రభుత్వ అధికారులు, పాలకులు ఇష్టానుసారంగా ప్రవర్తించడం వలన ఆదివాసీల భవితవ్యం అగమ్యగోచరంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్నత చదువులు చదివి ఉద్యోగరీత్యా స్థిరపడాల్సిన సమయంలో ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు లేకపోవడం వలన ఆదివాసీ యువత నిరుద్యోగులుగా మారుతున్నారని మండిపడ్డారు. యాభై సంవత్సరాలకు పైగా జీవనం సాగిస్తున్న గిరిజనులను వలసవాదులని ఎక్కడి నుంచో వచ్చారని వీరి వలన రాష్ట్రానికి ముప్పు పొంచి ఉందని గతంలో పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఆదివాసీలకు ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకుండా నిలుపుదల చేసిందని అవివేకంగా ప్రవర్తించిన కేసీఆర్ ప్రభుత్వానికి ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పారని ముందు ముందు అదే కోణంలో ఆలోచిస్తే ఏ ప్రభుత్వానికైనా ఆదివాసీలు బుద్ధి చెప్పక తప్పదన్నారు. ఇకనైనా కలెక్టర్ స్థాయి అధికారులు ఆదివాసీలపై దృష్టి సారించి ఆదివాసీలకు ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు వెంటనే మంజూరి అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని లేకపోతే 22 గ్రామాల ప్రజలను సమీకరించి ఆందోళన చేయడం తప్పదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు మండల కమిటీ సభ్యులు కారం నరేష్, పొడుపుకంటి సమ్మక్క, దొడ్డి హరినాగ వర్మ, పామారు బాలాజీ, ఆదివాసీ యువత మడకం చందు, ఉంగయ్య, జోగయ్య, గంగయ్య, రవ్వ సురేందర్ ,కారం రాజు, మడకం సోను, పద్దం జోగయ్య, తెల్లం దాడయ్య, మడకం లక్ష్మయ్య , పొడియం బన్నీ, కట్టం లక్ష్మయ్య ,మడవి సత్యం రావు ,పోడియం బాబురావు, దేవయ్య, కుంజం మంగయ్య, తోపాటు పెద్ద ఎత్తున ఆదివాసి ప్రజలు పాల్గొన్నారు.

